


# మనం

చిత్తూరు | తిరుపతి

మంగళవారం 24 మార్చి 2026

4 పేజీలు





## మార్చి 31, ఏప్రిల్ 01 తేదీల్లో తిరుమలలో తుంబురుతీర్థ ముక్కోటి

- మార్చి 31న ఉదయం 6 గంటల నుండి ఏప్రిల్ 1న ఉదయం 10 గంటల వరకు మాత్రమే భక్తులకు అనుమతి
- తుంబురు తీర్థ ముక్కోటికి విచ్చేసే భక్తుల సౌకర్యార్థం విస్తృత ఏర్పాట్లు



తిరుమల, మార్చి 23,మనం న్యూస్:తిరుమల శ్రీ తుంబురు తీర్థ ముక్కోటి మార్చి 31, ఏప్రిల్ 01 తేదీల్లో జరగనున్న నేపథ్యంలో భక్తుల కోసం చేయాల్సిన ఏర్పాట్లపై తిరుమలలోని పద్మావతి అతిథి గృహంలో గల సుధర్మ సమావేశ మందిరంలో సోమవారం టీటీడీ అదనపు ఈవో శ్రీ సి.హెచ్.వెంకయ్య చౌదరి సమీక్ష సమావేశం నిర్వహించారు.సమావేశంలోని ముఖ్యాంశాలు:తుంబురు తీర్థానికి మార్చి 31న ఉదయం 6 గంటల నుండి ఏప్రిల్ 1న ఉదయం 10 గంటల వరకు భక్తులను అనుమతిస్తారు.పాప వినాశ నం డ్యామ్ వ ద్ద భక్తులకు అల్పాహారం, అన్న ప్ర సాదాలు, త్రాగునీటిని 100 మంది శ్రీవారి సేవకులు ద్వారా పంపిణీ చేస్తారు. ప్ర థ మ చికిత్స కేంద్రాలు, అంబులెన్సులు, మందులు, పారామెడికల్ సిబ్బంది అందుబాటులో ఉంచనున్నారు.తీర్థానికి ఎక్కువ దూరం నడవాల్సి ఉండటంతో 60 ఏళ్లు పైబడిన వృద్ధులు, గుండె, శ్వాస కోస సమస్యలు, స్థూలకాయం ఉన్నవారికి అనుమతి లేదు.భ క్తులు వంట సామగ్రి, క ర్పూరం, అగ్గిపెట్టెలు తీసుకురా కూడదని టీటీడీ విజ్ఞప్తి చేస్తోంది.పోలీసుశాఖ, అటవీశాఖ, టీటీడీ విజిలెన్స్ విభాగం సమన్వయంతో పాపవినాశనం నుండి తుంబురు తీర్థం వరకు అక్కడక్కడ భద్రతా సిబ్బందిని వుంచి భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా పటిష్టమైన భద్రతా చర్యలు చేపట్టనున్నారు.తీర్థానికి వెళ్లే మార్గంలో సూచి బోర్డులు ఏర్పాటు చేస్తున్నారు. ట్రాఫిక్ రద్దీని దృష్టిలో ఉంచుకుని గోగర్భం డ్యామ్ సర్కిల్ నుండి పాపవినాశనం వరకు ఆర్టీసీ బస్సులను మాత్రమే అనుమతిస్తారు. ప్రైవేట్ వాహనాలకు అనుమతి ఉండదు.ఈ విషయాలను దృష్టిలో ఉంచుకుని సహకరించాల్సిందిగా భక్తులకు విజ్ఞప్తి చేయడమైనది.

## కుప్పం పర్యటనకు నారా భువనేశ్వరి రాక



కుప్పం, మార్చి 23 : నాలుగు రోజుల కుప్పం పర్యటన నేపథ్యంలో తెలుగు దేశం పార్టీ అధినేత కుటుంబ సభ్యురాలు నారా భువనేశ్వరి బెంగుళూరు విమానాశ్రయానికి చేరుకున్నారు. ఆమె రాక సందర్భంగా విమానాశ్రయంలో టీడీపీ నేతలు, కార్యకర్తలు ఘనంగా స్వాగతం పలికారు. పూలమాలలు అర్పిస్తూ, నినాదాలతో ఆమెకు ఆత్మీయ స్వాగతం తెలిపారు. అనంతరం భువనేశ్వరి రోడ్డు మార్గాన కుప్పం నియోజకవర్గానికి బయలుదేరారు. ఆమె పర్యటనలో భాగంగా స్థానిక నాయకులతో సమావేశాలు, పలు కార్యక్రమాలలో పాల్గొననున్నట్లు పార్టీ వర్గాలు వెల్లడించాయి. భువనేశ్వరి పర్యటనతో కుప్పం ప్రాంతంలో పార్టీ కార్యకలాపాలు మరింత చురుకుగా మారనున్నాయని నాయకులు పేర్కొన్నారు. ఈ సందర్భంగా పెద్ద సంఖ్యలో కార్యకర్తలు విమానాశ్రయానికి చేరుకుని ఆమెకు స్వాగతం పలికారు.

## పార్టీ కార్యకర్తలకు చంద్రన్న అండ



కుప్పం, మార్చి 23: కుప్పం మండలం నూలుకుంట గ్రామానికి చెందిన తెలుగుదేశం పార్టీ కార్యకర్త నాగప్ప ఇటీవల జరిగిన విధ్యుత్ ప్రమాదంలో దురదృష్టవశాత్తు మరణించిన విషయం తెలిసిందే. ఈ ఘటనపై స్పందించిన పార్టీ అధినేత నారా చంద్రబాబు నాయుడు సూచనల మేరకు బాధిత కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేశారు. నూలుకుంట గ్రామంలో నిర్వహించిన కార్యక్రమంలో నాగప్ప కుటుంబ సభ్యులకు రూ.5 లక్షల ప్రమాద బీమా చెక్కును అందించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, పార్టీ కార్యకర్తల సంక్షేమం పట్ల చంద్రబాబు ఎప్పుడూ కట్టుబడి ఉంటారని, కార్యకర్తల కుటుంబాలకు అండగా నిలబడటం పార్టీ ధ్యేయమని తెలిపారు. ఈ కార్యక్రమంలో కుప్పం కడ పొలిటికల్ చైర్మన్, ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్, పీఎంకే ఉడా చైర్మన్ డాక్టర్ సురేష్ బాబు, కుప్పం మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు ఎం. రాజగోపాల్, జనరల్ సెక్రటరీ ధనశేఖర్, కుప్పం సింగిల్ విండో చైర్మన్ వి. కృష్ణమూర్తి, కాణిపాకం డైరెక్టర్ వసంతమ్మ, కడ మెంబర్ రామచంద్ర, పంచాయతీ పార్టీ అధ్యక్షుడు బాదుషా, మాజీ ఎంపీటీసీ సంపంగి సుబ్బప్ప గౌడు, చంద్రయ్య, బెండనకుప్పం బాబు తదితరులు పాల్గొన్నారు.

### రవిశంకర్ ప్రసాద్‌ను మర్యాదపూర్వకంగా కలిసిన

## కుప్పం ఇంజినీరింగ్ కళాశాల ఉపాధ్యక్షుడు



కుప్పం, మార్చి 23:న్యూ ఢిల్లీ లోని మాజీ కేంద్ర కమ్యూనికేషన్స్, ఐటీ శాఖ మంత్రి, పాట్నా ఎంపీ రవిశంకర్ ప్రసాద్‌ను తన క్యాంప్ కార్యాలయంలో కుప్పం ఇంజినీరింగ్ కళాశాల ఉపాధ్యక్షులు డాక్టర్ ఎన్. సునీల్ రాజ్ మర్యాదపూర్వకంగా కలిసినట్టు కళాశాల యాజమాన్యం తెలిపారు. ఈ సందర్భంగా కుప్పం ఇంజినీరింగ్ కళాశాల సాంకేతిక విద్యా రంగంలో 25 సంవత్సరాల విజయవంతమైన ప్రయాణాన్ని పూర్తి చేసుకున్నందుకు రవిశంకర్ ప్రసాద్ అభినందనలు తెలిపారన్నారు. కళాశాల విద్యా ప్రమాణాలు, విద్యార్థుల ప్రగతి గురించి ఆయన ప్రశంసలు వ్యక్తం చేరినట్టు తెలిపారు. అలాగే 2015 సంవత్సరం నుంచి కుప్పం ఇంజినీరింగ్ కళాశాలలో చదువుతున్న బీహార్ రాష్ట్రానికి చెందిన విద్యార్థులకు బీహార్ ప్రభుత్వం అందిస్తున్న స్కాలర్‌షిప్ పథకం అమలు విధానం గురించి ఆయన వివరాలు తెలుసుకున్నట్టు తెలిపారు. విద్యార్థులకు అందుతున్న సౌకర్యాలు, విద్యా అవకాశాలపై కూడా చర్చించడం జరిగిందన్నారు. ఈ భేటీ ద్వారా కుప్పం ఇంజినీరింగ్ కళాశాల అభివృద్ధి, అంతర్రాష్ట్ర విద్యా సంబంధాల బలోపేతానికి తోడ్పడుతుందని కళాశాల వర్గాలు ఆనందం వ్యక్తం చేసాయి.

## పరిష్కరించగలిగిన అర్జీలను ఖచ్చితంగా పరిష్కరించాలి

- ఈరోజు నిర్వహించిన పి జె ఆర్ఎస్ కార్యక్రమం నందు ప్రజల నుంచి వివిధ సమస్యల పై 80 వినతలు స్వీకరించాం
- జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్






(చిత్తూరు, మార్చి 23,మనం న్యూస్) :ప్రతి సోమవారం కలెక్టరేట్ లో నిర్వహించే ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పబ్లిక్ గ్రీవెన్స్ రీడ్రసెల్ సిస్టం, పిజిఆర్ఎస్), రెవెన్యూ క్లినిక్ లకు ఎక్కువ శాతం రెవెన్యూ సంబంధిత శాతం అర్జీలు వస్తున్నాయని, అందులో మండల స్థాయిలో పరిష్కరించగలిగిన అర్జీలను ఖచ్చితంగా పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ సంబంధిత అధికారులను ఆదేశించారు. సోమవారం స్థానిక కలెక్టరేట్లోని PGRS కార్యక్రమంలో భాగంగా ప్రజల నుంచి జిల్లా కలెక్టర్ వినతలు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ ఏ రాజేంద్రన్,ట్రైనీ కలెక్టర్ నరేంద్ర పాడెల్, డి ఆర్ ఓ మోహన్ కుమార్, డిప్యూటీ కలెక్టర్ కరుణ కుమారి,డిప్యూటీ కలెక్టర్ సురేష్చిత్తూరు ఆర్ డి ఓ శ్రీనివాసులు, వివిధ శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజా సమస్యల పరిష్కార వేదిక అర్జీల పరిష్కారం నాణ్యతగా ఉండాలని అయా శాఖల జిల్లా అధికారులను ఆదేశించారు. గడువు ముగిసేలోగా అర్జీలను పరిష్కరించాలని ఆదేశించారుఈరోజు నిర్వహించిన పి జె ఆర్ఎస్ కార్యక్రమం నందు ప్రజల నుంచి వివిధ సమస్యల పై 80 వినతలు స్వీకరించారు రెవిన్యూ మరియు సర్వే శాఖ 49, పంచాయతీ రాజ్ 2, పోలీస్ 4, డి ఆర్ డి ఏ 15, సివిల్ సప్లై 2, విద్యుత్ శాఖ 2, అనిమల్ హస్బండ్రీ 2, డ్వామా 2, సోషల్ వెల్ఫేర్ 1, ఎండోమెంట్ 1, వివిధ ప్రాంతాల నుండి వచ్చిన అర్జీదారులు సమస్యలను జిల్లా కలెక్టర్, ఆర్డీ ఓ, డిప్యూటీ కలెక్టర్ లకు అందజేశారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖలకు సంబందించిన జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.




## అపుస్మా ఆధ్వర్యంలో సంగరాజు అశ్వినికి ఘన సన్మానం

తిరుపతి,మార్చి 23, మనం న్యూస్:ఇంటర్నేషనల్ వండర్ బుక్ ఆఫ్ రికార్డ్ ధక్షిణ భారత చీఫ్ కోఆర్డినేటర్ గా నియమితులైన మేక్ మై బేబీ జీనియస్ స్కూల్ డైరెక్టర్ సంగరాజు. అశ్వినిని అపుస్మా నాయకులు సోమవారం ఘనంగా సత్కరించారు.తిరుపతి కపిలతీర్థం రోడ్డు లోని మేక్ మై బేబీ జీనియస్ స్కూల్ ప్రాంగణంలో అశ్వనిని దుశ్శాలువతో సత్కరించి పుష్పగుచ్చాలను అందించి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులకు విలువలతో కూడిన విద్యను అందిస్తూ క్రమశిక్షణ బద్ధంగా ఉన్నత శిఖరాలను ఎదిగేందుకు నిరంతరం కృషి చేస్తున్న బహు భాషా సవ్యసాచి అశ్వినిని ఇంటర్నేషనల్ వండర్ బుక్ ఆఫ్ రికార్డ్ చీఫ్ కోఆర్డినేటర్ గా నియమించడం అభినందనీయం అని తెలిపారు. ఎంతో మందిలో దాగివున్న సృజనాత్మకతను వెలికి తీసి వారిలోని ప్రతిభకు గుర్తింపు తెచ్చేందుకు నిరంతరం కృషి చేస్తుందని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో ఎన్. విశ్వనాధ్ రెడ్డి, అపూస్మ రాయలసీమ జోనల్ ప్రెసిడెంట్ డి.జి. రఘు నారాయణ రావు, స్టేట్ జాయింట్ సెక్రటరీ ఓ. వెంకట రమణ రెడ్డి, తిరుపతి జిల్లా ప్రెసిడెంట్ ఆర్.ఎస్. శ్రీధర్,తిరుపతి జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ ఎస్.ఎమ్. భాషా, తిరుపతి టౌన్ సెక్రటరీ డాక్టర్ హర్షిణి, తిరుపతి జాయింట్ సెక్రటరీ బి. ప్రసాద్, ఈసీ మెంబెర్ లు పాల్గొన్నారు.




## ఏపీ డబ్ల్యూజేఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులుకి సన్మానం

చంద్రగిరి మార్చి 23 మనం న్యూస్: ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ జిల్లా ఉపాధ్యక్షులుగా ఏకగ్రీవంగా ఎన్నికైన పానేటి చెంగల్రాయులు యాదవ్ ను జిల్లాలోని జర్నలిస్టులు ఘణంగా సన్మానించారు.ఆదివారం తిరుపతిలో ఆంధ్ర ప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ జిల్లా మహాసభ ఘణంగా నిర్వహించారు.ఈసభ అనంతరం ఏపీడబ్ల్యూజేఎఫ్ జిల్లా కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.జిల్లా ఎన్నికల అధికారి గా ఆదిమూలం శేఖర్ వ్యవహరించారు. ఒక్కొక్క పోస్ట్ ఒక్కొక్కరే నామినేషన్ దాకలు చేయడంతో జిల్లా కార్యవర్గం మొత్తం ఎకగ్రీవంగా ఎన్నికైనట్లు ఎన్నికల అధికారి ఆదిమూలం శేఖర్ ప్రకటించారు. చంద్రగిరి మండలానికి చెందిన సీనియర్ జర్నలిస్టు పానేటి చెంగల్రాయులను చంద్రగిరి రిపోర్టర్లతోపాటు,జిల్లా లోని రిపోర్టర్లు ఘనంగా సత్కరించారు. ఈసందర్భంగా చెంగల్రాయులు వారందరికీ కృతజ్ఞతలు తెలిపారు.

## గ్రామపంచాయతి కార్యాలయము, చంద్రగిరి,

తిరుపతి జిల్లా, చంద్రగిరి మండలం, చంద్రగిరి గ్రామ పంచాయతి.

### వేలము నోటిఫికేషన్

రె.క.నెం30/ వేలములు 2026-27 తేది: 23-03-2026

ఇంతకు పూర్వము ఇందు నిమిత్తము జారీచేయబడిన యావత్తు నోటిఫికేషన్ మరియు నిబంధనలు ఇందుమూలముగా రద్దు గావించిబడి ఈనోటిఫికేషన్ చంద్రగిరి గ్రామ పంచాయితీచే తీర్మానము సంఖ్య 42 & 43, తేది: 19-02-2026 గల తీర్మానముల నందు ఆమోదించబడినది.

2026 సం..రము ఏప్రిల్ నెల 1వ తేది మొదలు 2027 సం..రము మార్చినెల 31వ తేది వరకు కూడిన ఒక సంవత్సర కాలమునకు చంద్రగిరి గ్రామ పంచాయతీకి చెందిన ఈ క్రింద తెలియజేసిన ఆదాయ వనరుల యందు (Remunerative Enterprises) రుసుములు వసూలు చేయు హక్కును 28-03-2026వ తేది శనివారం ఉదయం 10:00గం..లకు చంద్రగిరి గ్రామ పంచాయతి కార్యాలయము వద్ద సదరు పంచాయతీ కార్యదర్శి వారిచే లీజు యిచ్చుటకు బహిరంగ వేలము వేయబడును. వేలము నందు హెచ్చు పాటదారులు గ్రామ పంచాయితిచే ఖాయపరచబడిన తదుపరి 7 దినములలోపు పూర్తి పైకము చెల్లించి మరియు నూటికి రూ.2/- వంతున స్టాంపు డ్యూటీతో రిజిష్టర్ అగ్రిమెంటు చేసు కొనవలయును, మరియు T.D.S., G.S.T. లు చెల్లించి తగురసీదులు పొందవలయును, అట్లు చేయనియెడల వేలమును రద్దు పరచి మరువేలము వేయబడును. సదరు వేలము నందు పాల్గొనువారు వాటిఎదురుగా తెలిపినప్రకారము ధరావత్తు మొత్తమును ముందుగా "పంచాయతి కార్యదర్శి, చంద్రగిరి" వారి పేరిట డి.డి. (డిమాండ్ డ్రాఫ్ట్) లరూపములో మాత్రమే చెల్లించి వేలము నందు పాల్గొన వచ్చును. సదరు వేలము నందు పాల్గొను వారు గ్రామపంచాయతికి ఎలాంటి బాకీ ఉండరాదు.

**చెల్లించవలసిన ధరావత్తు వివరములు**

| క్ర.సం. | గుత్త వివరములు | చెల్లించవలసిన దరావత్తు రూ. |
|---|---|---|
| 1. | వారపు సంత | 10,50,000 |
| 2. | ప్రైవేటు బస్టాండు (APSRTC బస్టాండ్ మినహా) | 4,00,000 |
| 3. | జంతు వధశాల | 50,000 |
| 4. | ఆర్.ఓ.వాటర్ ప్లాంట్ (గాండ్ల వీధి) | 10,000 |
| 5. | ఆర్.ఓ.వాటర్ ప్లాంట్ (ధర్మరాజుల గుడి వీధి) | 10,000 |
| 6. | ఆర్.ఓ.వాటర్ ప్లాంట్ (కోట గుడి వీధి) | 10,000 |
| 7. | ఆర్.ఓ.వాటర్ ప్లాంట్ (ఇందిరమ్మ కాలనీ) | 10,000 |

షరా:- మిగతా వివరముల మరియు పిలపు షరతులు నియమ నిబంధనల కొరకు కార్యాలయ పని వేళలందు సంప్రదించగలరు.

సదరు వేలము పాటను ఏదేని కారణము చూపకనే వాయిదా వేయుటకు, రద్దు చేయుటకు మరియు మరువేలము జరుపుటకు పంచాయతీ కార్యదర్శి వారికి అధికారము కలదు.

సం./- శ్రీ యస్.చంద్రశేఖర్ రెడ్డి,
పంచాయతీ కార్యదర్శి (గ్రేడ్-1),
గ్రామ పంచాయతీ, చంద్రగిరి.

సం./- శ్రీమతి యం.రూప,
సర్పంచ్,
గ్రామ పంచాయతీ, చంద్రగిరి,

# గ్యాస్ సిలిండర్లు కొరతతో పలు హోటళ్లకు తాళాలు!

పూతలపట్టు మార్చి 23 మనం న్యూస్: గ్యాస్ సిలిండర్లో తీవ్ర కొరత ఏర్పడడంతో మండలంలోని పలు హోటల్లో కు తాళాలు వేశారు పూతలపట్టు నుండి కొత్తకోట వరకు రోడ్డు ఇరువైపులా చిన్న స్థాయి హోటల్లో మొదలుకొని స్టార్ హోటల్లో మై మెరిపించేవిధంగా సుమారు 100 హోటల్స్ ఉన్నాయి ప్రస్తుతం హోటళ్లకు సిలిండర్లో లేకపోవడంతో కొన్ని హోటల్లో మూసివేయడం జరిగింది అందులో వదలపట్టు మండలం ఆటోలు జాతీయ రహదారికి ఆనుకొని ఉన్న హోటల్లో మూసివేయడం జరిగింది కొంతమంది హోటల్ యజమానులు అప్పుడు చేసుకుని వచ్చి హోటల్లో తట్టుకొని కుటుంబాన్ని పోషించుకుంటూ ఉన్నారు తేరా గ్యాస్ సిలిండర్లో కొరత ఏర్పడడంతో పలు కుటుంబం వీ దిన పడిందని పలువురు ఆవేదన చెందుతున్నారు వ్యాపారాలు చేసుకుని జీవిస్తున్నారు అయితే సిలిండర్లో కొరత ఏర్పడడంతో చేసేదిలేక హోటల్లో నమోసివేసి వేసుకున్న అప్పులు వడ్డీల కట్ట లేకుండా తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని పలువురు ఆవేదన




చెందుతున్నారు చేసేదిలేక బ్లాక్లోలా సిలిండర్లో దొరుకుతా యని కొంతమంది హోటల్ యజమానులు మండలము లోని పలు దుకాణాల వద్ద తిరుగుతున్నప్పటికీ గ్యాస్ సిలిండర్ దొరక్క కనీసం రెండు వేల రూపాయలు సిలిండర్లు ఇస్తామన్నా కొంతమంది బ్లాక్ మార్కెట్లన్నీ దుకాణదారులు సిలిండర్ లో ఉన్న ఇంకా అధిక మొత్తంలో అమ్ముకోవడానికి ఎవరికీ తెలియని చోట ఎత్తి పెట్టుకుని ఉన్నారు వాళ్లకి అనుకూలంగా ఉన్నవారికి రాత్రి సమయంలో ఇస్తూ ఎక్కువ మొత్తం తీసుకుని సొమ్ముచేసుకుంటున్నాను కొరకు సిలిండర్లో మా దగ్గర లేదని చెబుతున్నారు రాజకీయ నాయకులు కేసుకు ఎలాంటి వరస లేకుండా చేస్తామని చెబుతూ మరో పక్క సిలిండర్లో దొరక్కుండా ప్రజలు నాన ఇబ్బందులు పడుతున్నారు కేవలం ప్రజలను నమ్మించడానికి ఇలాంటి కళ్లి బొల్లి మాటలు చెప్పే ప్రజలను నమ్మ పలికించి కాలం వెళ్ళదస్తూ ఉన్నారని పలువురు విమర్శించారు ఇప్పటికైనా ప్రజాప్రతినిధులు ప్రజలకు ఎలాంటి లో టులేకుండా గ్యాస్ సిలిండర్ లో తెప్పించి ఏజెన్సీల ద్వారా ప్రజలకు ఇబ్బంది లేకుండా సరఫరా చేయవలసిన అవసరం ఎంతైనా ఉందని పలువురు అభిప్రాయపడుతున్నారు.

## విద్యార్థులలో నైపుణ్యం పెంచుతున్న
# కేవీబీ పురం మోడల్ ప్రాథమిక పాఠశాల

తిరుపతి, మార్చి 23 మనం న్యూస్ :మండల కేంద్రమైన కేవీబీపురం నడి బొడ్డున ఉన్న మోడల్ ప్రాథమిక పాఠశాల పచ్చని చెట్లతో శుభ్రమైన తరగతి గదులతో అనుభవం ఉత్సాహం కలిగిన ఉపాధ్యాయులతో కార్పొరేట్ పాఠశాల లను తలదన్నేలా ప్రకృతిని సాధిస్తూ విద్యార్థుల సమగ్ర అభివృద్ధి కి దోహదపడుతున్నదిఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సంస్కరణలో భాగంగా 2025-26విద్యా సంవత్సరంలో ఫౌండేషన్ పాఠశాలగా ఇద్దర ఉపాధ్యాయులు 36 విద్యార్థులతో రెండు తరగతులు మాత్రమే ఉన్న పాఠశాలన ఐదు తరగతులు 87 మంది విద్యార్థులతో మోడల్ ప్రైమరీగా మార్చబడ్డదిబడి మన భవిష్యత్తు కార్యక్రమం ద్వారా పాఠశాలలో మౌలిక వసతులు గణనీయంగా మెరుగుపడ్డాయి. విశాలమైన తరగతి గదులు సౌకర్యవంతమైన ఫర్నిచర్ పరిశుభ్రమైన తాగునీరు మరుగుదొడ్డి డిజిటల్ సౌకర్యం వంటి సదుపాయాలు అందుబాటులోకి రావడంతో అనుకూల మైన అభ్యసన వాతావరణం ఏర్పడింది. ప్రాథమిక స్థాయిలో విద్యా ప్రమాణాలు పెంచేందుకు ఒక తరగతికి ఒక ఉపాధ్యాయుడు విధానం సమర్థవంతంగా అమలు జరుగుతున్నది. ఉపాధ్యాయులు ప్రతి విద్యార్థి పై ప్రత్యేక శ్రద్ధ చూపుతూ వారి వ్యక్తిగత నేర్చుకునే సామర్థ్యాలు పెంపొందించే విధంగా పిల్లల్లో ఆసక్తితో పాటు ఆత్మవిశ్వాసం పెంచుతున్నారుఅదనంగా ఫౌండేషన్ లిటరసీ అండ్ న్యూమరసి కార్యక్రమం ద్వారా చిన్నారుల్లో చదవడం రాయడం గణితం వంటి ప్రాథమిక




నైపుణ్యాలు బలపడుతున్నాయి. సాంకేతిక పరిజ్ఞానం వినియోగంతో అభ్యసనాన్ని నిరంతరం అంచనావేస్తూ లోపాలను సరిదిద్దే చర్యలు చేపడుతున్నారు.పాఠశాలలో ఆంగ్ల మాధ్యమం బోధన స్థిరపడం స్మార్ట్ టీవీ లాంటి సాంకేతిక వినియోగం ద్వారానే కాకుండా ఈ పాఠశాల బాల బిల్డింగ్ ఎస్ లెర్నింగ్ ఎయిడ్ అన్న పథకం ద్వారా ఎంపిక కాబడి ప్రభుత్వం అందజేసిన ఆకర్షణీయమైన డిజిటల్ బ్యానర్లు గోడకు చేరి పాఠశాలను మరింత ఆకర్ష ణీయంగా తీర్చిదిద్దడమే కాకుండా విద్యార్థులలో చదువు పట్ల ఆసక్తిని పెంపొందిస్తున్నది పిల్లల సర్వతోముఖాభివృ ద్ధికి దోహదం చేస్తున్నది.పాఠశాల అభివృద్ధికి ఉపాధ్యాయుల కృషితో పాటు తల్లిదండ్రుల భాగస్వామ్యం అధికారుల పర్యవేక్షణ సలహాలు సూచనలతో పాఠశాల అభివృద్ధి పథంలోకి దూసుకె ళ్తున్నది ఇక్కడ పనిచేసే ఉపాధ్యాయులకు విశేషమైన బోధన అనుభవంతో పాటు ప్రాథమిక స్థాయిలోని నాలుగు ఆంగ్ల పాఠ్యపుస్తకాల రూపకల్పనలో పాల్గొని రాష్ట్రస్థాయి రిసోర్స్ పర్సన్ ఇంగ్లీష్ గా వ్యవహరిస్తున్న ఏఎస్.ఆర్.కె ప్రసాద్ మారింది.లో మరింత మెరుగైన నమోదు ద్వారా విద్యార్థులకు గుణాత్మక విద్యతో పాటు పాఠశాల అభివృద్ధికి కృషి చేయుచున్నట్లు ఇటీవల జరిగిన విద్యార్థుల నమోదు కార్యక్రమంలో ఉపాధ్యాయులు స్థానిక తల్లిదండ్రులకు మాట ఇవ్వడం గమనార్హం.

# తిరుచానూరులో భక్తులకు ఉచిత పార్కింగ్ సౌకర్యం కల్పించాలి

- జిల్లా కలెక్టర్ కు అమ్మవారి భక్తుడు మునిరామిరెడ్డి వినతి




తిరుచానూరు,మార్చి 23: తిరుచానూరులో అమలులో ఉన్న పార్కింగ్ వ్యవస్థ కారణంగా స్థానికులు,భక్తులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని స్థానిక అమ్మవారి భక్తుడు,హిందూ జర్నలిస్టు ఫోరం రాష్ట్ర అధ్యక్షుడు మునిరామిరెడ్డి తెలిపారు. ఈ సమస్యపై తక్షణ చర్యలు తీసుకుని భక్తులకు ఉచిత పార్కింగ్ సౌకర్యం కల్పించాలని ఆయన జిల్లా కలెక్టర్ కు వినతిపత్రం సమర్పించారు.సోమవారం నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదికలో స్థానికులు మరియు హిందూ సంఘాల ప్రతినిధులతో కలిసి మునిరామిరెడ్డి ఈ వినతిని అందజేశారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ గోవిందరావు, జిల్లా పంచాయతీ అధికారిణి సుశీలా దేవి స్పందిస్తూ, తిరుచానూరు పార్కింగ్ సమస్యపై టీటీడీ అధికారులతో చర్చించి తగిన చర్యలు తీసుకుంటామని ,పార్కింగ్ స్థలాలు ఏర్పాటు చేయాలని ,అధికారులకు ఆదేశాలు అందించినట్లు తెలిపారు.ఈ సందర్భంగా

మునిరామిరెడ్డి మాట్లాడుతూ, సుదూర ప్రాంతాల నుంచి లక్షలాది భక్తులు తిరుచానూరుకు చేరుకుంటారని, వారి ద్వారా టీటీడీ మరియు పంచాయతీకి గణనీయమైన ఆదాయం వస్తున్నప్పటికీ,భక్తులకు,సౌకర్యాలు అవసర మైన పార్కింగ్ సదుపాయాలు లేకపోవడం విచారకరమని అన్నారు. టిటిడి స్థలాలైనా,తోలప్ప గార్డెన్,తిరు మాడ వీధులు, 4 నంబర్ గేట్ వద్ద ఉన్న టీటీడీ స్థలంలో పార్కింగ్ చేసినా కూడా, పంచాయతీ టెండర్ దారులు ఫీజు వసూలు చేయడం విడ్డూరం అని,టిటిడి కూడా ఈ విషయం పట్టించుకోవడం లేదని,సరైన పార్కింగ్ స్థలాలు లేక అమ్మవారు ఊరేగే తిరుమాడ వీధులలో,రోడ్లపై నిలిపి వేయాల్సి రావడం వల్ల ట్రాఫిక్ సమస్యలు తీవ్రంగా పెరుగుతున్నాయని తెలిపారు. పెళ్ళిళ్ళ సీజన్ లో వాహన దారులు నరకం అనుభవిస్తున్నారు.పవిత్ర క్షేత్రానికి వచ్చే భక్తులు ఇలాంటి ఇబ్బందులు ఎదుర్కోవడం తగదని ఆవేదన వ్యక్తం చేశారు.

ప్రధాన డిమాండ్లు:
• పార్కింగ్ వ్యవస్థపై టీటీడీతో కలిసి సమగ్ర విచారణ చేపట్టాలి
* తిరు మాడ వీధులలో పూర్తిగా పార్కింగ్ నిషేధించి,శాశ్వత పార్కింగ్ స్థలాలు ఏర్పాటు చేయాలి
* ట్రాఫిక్ నియంత్రణకు ప్రత్యేక చర్యలు తీసుకోవాలి
* భక్తులకు ఉచిత పార్కింగ్ సౌకర్యం వెంటనే కల్పించాలి

జిల్లా పరిపాలన ఈ సమస్యపై తక్షణ చర్యలు తీసుకుని భక్తులకు, స్థానికులకు ఉపశమనం కల్పించాలని మునిరామిరెడ్డి కోరారు.ఈ కార్యక్రమంలో స్థానికులు, హిందూ సంఘాల ప్రతినిధులు,పొన్నా రవి కుమార్,కొత్తూరు గిరీష్,చక్రధర్,సుధాకర్ చౌదరి,బాబు రాజేంద్ర ,రమణ తదితరులు పాల్గొన్నారు.

# శెట్టిబలిజల దైవం దొమ్మేటి వెంకటరెడ్డి

- జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్
- దొమ్మేటి వెంకటరెడ్డి జయంతి సభలో జిల్లా కలెక్టర్

(చిత్తూరు, మార్చి 23 మనం న్యూస్):- శెట్టిబలిజల దైవం దివంగత దొమ్మేటి వెంకటరెడ్డి గారు. శెట్టిబలిజ సంక్షేమ సంఘం ద్వారా అనేక సంక్షేమ కార్యక్రమాలు చేపట్టారు. శెట్టిబలిజల్లో చైతన్యం తీసుకొచ్చి హక్కుల సాధన కోసం ఉద్యమించారని జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ పేర్కొన్నారు, సోమవారం స్థానిక కలెక్టరేట్లోని బీసీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో దివంగత దొమ్మేటి వెంకటరెడ్డి జయంతి సభ నిర్వహించారు. ఆయన చిత్రపటానికి ఘనంగా పూలమాలలు వేసి నివాళులు అర్పించారు, ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ ఏ రాజేంద్రన్, డిఆర్ఓ కే మోహన్ కుమార్ , పుర ప్రముఖులు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ శెట్టి బలిజల ఆత్మగౌరవం దొమ్మేటి వెంకటరెడ్డి అని తెలిపా రుదొమ్మేటి వెంకటరెడ్డి గారి జయంతిని ఈరోజు రాష్ట్ర పండుగగా జరుపు కుంటున్నాం. దొమ్మేటి వెంకటరెడ్డి జీవితం మనకు ఆదర్శం. బ్రిటిష్ పాలనలో శెట్టిబలిజలు బర్మా వలస వెళ్లారు. వారిలో దొమ్మేటి వెంకట రెడ్డి గారు కూడా ఉన్నారు. షిప్స్ అద్దెకు తీసుకొని షిప్పింగ్ బిజినెస్ స్టార్ట్ చేశారు. సమర్థవంతంగా వ్యాపారం చేసి షిప్స్ కు ఓనర్ అయ్యారు. తర్వాత బర్మాకు మేయర్ గా పనిచేశారు. శెట్టిబలిజలు బర్మాలో పడుతున్న బాధలు నేరుగా చూశారు. విద్య విలువ అప్పట్లోనే తెలుసుకొని పిల్లల కోసం స్కూళ్లు పెట్టారు. నైట్ స్కూళ్లు ఏర్పాటు చేశారు. బర్మాలో శెట్టిబలిజ సంక్షేమ సంఘం ఏర్పాటు చేశారు. అక్కడ ఆర్థికంగా బలపడిన తర్వాత జన్మభూమికి సేవ చేయాలని నిర్ణయించుకుని జన్మభూమికి వచ్చారు. బోడసకుర్రు జమీందార్ గా అనేక దానధర్మాలు చేశారు. స్వాతంత్ర్య పోరాటంలో పాల్గొన్నారు. స్కూళ్లు, కళాశాలలు ఏర్పాటు కోసం దొమ్మేటి వెంకట రెడ్డి గారు తన సొంత భూమిని దానం చేశారు. లైబ్రరీలు స్టార్ట్



చేయడానికి నిధులు ఇచ్చారు తెలిపారు. కార్యక్రమంలో బీసీ సంక్షేమ అధికారిఎస్.కె. రబ్బానీ భాష,పి.షణ్ముగం మాజీ చైర్మన్, చిత్తూరు కో ఆపరేటివ్ బ్యాంక్, జాతీయ ప్రధాన కార్యదర్శి బీసీ సంక్షేమ సంఘం సీనియర్ టిడిపి రాష్ట్ర నాయకులు, తదితరులు పాల్గొన్నారు వికలాంగుల అధికారి వినోద్, DRDA పి డి శ్రీదేవి, గిరిజన సంక్షేమ అధికారి మూర్తి, ఇతర అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ శ్రీ ప్రసన్న వెంకటేశ్వర స్వామి వారి మూల విగ్రహ ప్రతిష్ట

- మహోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి

తంబళ్లపల్లి మనం న్యూస్ మార్చి 23సోమవారం రోజు మధ్యాహ్నం అన్నమయ్య జిల్లా తంబళ్లపల్లె నియోజకవర్గం బి కొత్తకోట మండలం గొల్లపల్లి గ్రామం దేవళంగడ్డ నందు వెలసిన శ్రీ శ్రీ ప్రసన్న వెంకటేశ్వర స్వామి వారి మూల విగ్రహ ప్రతిష్ట మహాకుంభాభిషేక మహోత్సవ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న రాష్ట్ర రవాణా యువజన క్రీడా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి ఈ కార్యక్రమానికి హాజరైన మంత్రి పురోహితులు వేద ఆశీర్వచనం చేశారు ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ శ్రీ శ్రీ ప్రసన్న వెంకటేశ్వర స్వామి ఆశీస్సులు నియోజకవర్గ ప్రజలపై ఎల్లవేళలా ఉంటాయని తెలిపారు ఈ కార్యక్రమంలో సీడు మల్లికార్జున నాయుడు మరియు జిల్లా మండల టీడీపీ నాయకులు కార్యకర్తలు భక్తులు హాజరయ్యారు.






# కాణిపాకం పార్కింగ్ టెండర్ కు భారీ పోటీ

- రూ.3.20 కోట్లకు దక్కించుకున్న సెల్వం

తలపట్టు కాణిపాకం మార్చి 23 మనం న్యూస్: కాణిపాకం పార్కింగ్ టెండర్ల సోమవారం నిర్వహించగాభారీ పోటీ నెలకొంది ఈ పోటీలో సెల్వం3.30 కోట్ల రూపాయలతో హెచూ పాట దారుడగా టెండర్ ద్వారా ఆయన సెల్వం వేలాన్ని దక్కించుకున్నారుపూతలపట్టు నియోజకవర్గం ఐరాల మండలంలోనికాణిపాకం గ్రామ పంచాయతీ పరిధిలో వాహన పార్కింగ్ టెండర్ ఈసారి అత్యంత ఉత్కంఠభరితంగా సాగింది. ప్రతి సంవత్సరం నిర్వహించే ఈ టెండర్ కు సాధారణంగా మంచి పోటీ ఉండేలా ఉన్నప్పటికీ, ఈసారి మాత్రం రికార్డు స్థాయిలో ఆసక్తి కనిపించింది. గ్రామ పంచాయతీ కార్యదర్శి ప్రమీల, సర్పంచ్ శాంతి సాగర్ రెడ్డి, కాణిపాకం దేవస్థానం చైర్మన్ మణి నాయుడు ఆధ్వర్యంలో బహిరంగ వేలంపాటను పారదర్శకంగా నిర్వహించారు. ఈ వేలంలో మొత్తం 6 మంది బహిరంగంగా పాల్గొని ధరలు పెంచుతూ పోటీపడగా, మరో 12 మంది షీల్డ్ టెండర్ విధానంలో తమ దరఖాస్తులను సమర్పించారు. దీంతో మొత్తం 18 మంది టెండర్ ప్రక్రియలో పాల్గొనడం గమనార్హం. గత సంవత్సరం పార్కింగ్ టెండర్ రూ.2 కోట్ల 30 లక్షలకు కుదిరిన నేపథ్యంలో, ఈసారి కూడా మంచి ఆదాయం వచ్చే అవకాశం ఉందని అధికారులు ముందుగానే అంచనా వేశారు.అయితే అంచనాలను మించిపోయే విధంగా ఈసారి పోటీ తీవ్రంగా ఉండటంతో టెండర్ ధర గణనీయంగా పెరిగి రూ.3 కోట్ల 20 లక్షలకు చేరుకుంది. వేలంపాట సమయంలో పాల్గొన్నవారు ఒకరిని మించి మరొకరు ధర పెంచుతూ ఉత్కంఠభరిత వాతావరణాన్ని సృష్టించారు. చివరికి కాణిపాకానికి చెందిన సెల్వం అత్యధిక ధరను కోట్ చేసి ఈ ఏడాది పార్కింగ్ టెండర్ ను దక్కించుకున్నారు. ఈ టెండర్ ద్వారా గ్రామ పంచాయతీకి గతంతో పోలిస్తే గణనీయమైన అదనపు ఆదాయం లభించనుంది. ఈ ఆదాయాన్ని గ్రామ అభివృద్ధి, మౌలిక వసతుల మెరుగుదల, శానిటేషన్, రహదారుల మరమ్మతులు, ప్రజలకు అవసరమైన సౌకర్యాల కల్పన వంటి పనులకు వినియోగించనున్నట్లు అధికారులు తెలిపారు.

# కోరినకోర్కెలుతీర్చే మహిమాన్వితుడు స్వయంభు శ్రీ మల్లేశ్వర స్వామి.




పీలేరు మార్చి 23 మనం న్యూస్: కాశీకి వెళ్లిన వారు ఇక్కడ కాలభైరవ దర్శనం చేసుకుని అభిషేకాలు పెళ్లిళ్లు, ఉద్యోగం, సర్ప ,కుజదోషాలు సంతానలేమితో బాధపడే వారికి చక్కటి వరప్రసాదుడు. పులిచెర్ల జాంద్రపేట గ్రామంలో స్వయంభుగా వెలిసిన శ్రీ మల్లేశ్వర స్వామి అంటేనే చుట్టుపక్కల గ్రామాలకు శివారు ప్రాంత భక్తులకు విశ్వాసం. ఇదే ఆలయ ఆవరణంలో బాలా త్రిపుర సుందరి వినాయక స్వామి నాగదేవతలు కాలభైరవుడు నవగ్రహాలు చండీశ్వరుడు మహాలక్ష్మి శ్రీ విష్ణు, దక్షిణామూర్తి దైవ వృక్షాలతో కూడుకున్న బిల్వ వృక్షం జమ్మి వృక్షం కలవు. ఆలయ ప్రధాన అర్చకులు రాజశేఖర్ సోమవారం మనం న్యూస్ తో మాట్లాడుతూ చోళరాజుల కాలం నాటి ఆలయం వారు ప్రతిష్టించారని ప్రతి అష్టమి రోజు పుష్పాండ విశేష దీపాలంకరణ దసరా మహాశివరాత్రి శ్రావణమాసంలో సహస్రనామార్చన కుంకుమార్చన అమ్మవారికి ప్రత్యేక అలంకరణ అభిషేకాలు విశేషంగా జరుగుతాయని ప్రతి సోమవారం స్వామివారికి రుద్రాభిషేకం ప్రత్యేక అభిషేకాలు ఉద్యోగాలు సంతానం పెళ్లిళ్లకు పూజలు నిర్వహిస్తుంటామని మహిమాన్వితులైన మల్లేశ్వర స్వామి అంటే కోరిన కోర్కెలు తీర్చే స్వయంభు అని భక్తులు పూర్తి నమ్మకం విశ్వాసం. ఒక్కసారి ఆలయాన్ని దర్శించుకున్నంతనే ఆశించలమైన భక్తి విశ్వాసం దైవానగ్రహం పొందుతారని అన్నారు. ఇక్కడ స్థాన బలం ఎక్కువ అని భక్తుల నమ్మకం అన్నారు అర్చకులు రాజశేఖర్.

# వినాయక స్వామిని దర్శించుకున్న ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఇంటలిజెన్స్ ఐ.జి డి పి.హెచ్.డి రామకృష్ణఐ.పి.ఎస్ :!




పూతలపట్టు కాణిపాకం మార్చి 23 మనం న్యూస్: శ్రీ స్వయంభు వరసిద్ధి కాణిపాక వినాయక స్వామిని సోమవారం ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఐ,జి,పి ,హెచ్, డి,రామకృష్ణ స్వామివారిని దర్శించుకున్నారు వీరికి స్వాగతం పలికి దర్శన ఏర్పాట్లు చేసి స్వామివారి తీర్థప్రసాదాలు శేషవస్త్రం చిత్రపటాన్ని అందజేసిన దేవస్థానం ఈ.వో పెంచల కిషోర్ ఈ కార్యక్రమంలో ఆలయ ఏఈఓ రవీంద్రబాబు, సూపర్డెంట్ కోదండపాణి, టెంపుల్ ఇన్స్పెక్టర్ రవి, ఇంటెలిజెన్స్ సీ.ఐ రాజశేఖర్, ఎస్సైలు త్యాగరాజన్, లక్ష్మీకాంత్, తదితరులు పాల్గొన్నారు.

# కాణిపాకందేవస్థానంనందుసెల్ఫోన్లో భద్రపరచు గదికి టెండర్లు



పూతలపట్టు కానిపాకం మార్చి 23 మనం న్యూస్: శ్రీ స్వయంభు వరసిద్ధి కాణిపాకం దేవస్థానం నందు బుధవారం సెల్ఫోన్లో భద్రపరు గదికి టెండర్లు వేసినట్లు ఆలయ ఈవో పెంచల కిషోర్ తెలిపారు బహిరంగ వేళము, సీల్ టెండర్స్, ఆన్లైన్ టెండర్లు పిలవగా సీల్ టెండర్ ద్వారా సెల్ ఫోన్స్ భద్రపరచుకొను లైసెన్స్ హక్కు (1 సంవత్సరం కాలపరిమితి) - 1,27,16,369/-రూపాయలు, రికార్డు స్థాయిలో ఆదాయం వచ్చినట్లు ఈ.వో పెంచల కిషోర్ తెలిపారు, ఈ కార్యక్రమంలో ఏఈఓ ఎస్.వి.కృష్ణారెడ్డి, సూపర్డెంట్ బాలరంగస్వామి, తదితరులు పాల్గొన్నారు.



# వైభవంగా శ్రీ ప్రసన్న వెంకటేశ్వర స్వామి మూలవిగ్రహ ప్రతిష్ట

▪ ముఖ్య అతిథిగా హాజరైన మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి

బి.కొత్తకోట మార్చి 23 మనం న్యూస్ : అన్నమయ్య జిల్లా,తంబళ్లపల్లె నియోజకవర్గం,బి.కొత్తకోట మండలం,గొల్లపల్లి గ్రామం,దేవళంగడ్డ నందు వెలసిన శ్రీ ప్రసన్న వెంకటేశ్వర స్వామి మూల విగ్రహ ప్రతిష్ట మరియు మహాకుంభాభిషేక మహోత్సవ కార్యక్రమం సోమవారం అత్యంత వైభవంగా జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా రాష్ట్ర రవాణా,యువజన,క్రీడా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి హాజరయ్యారు.ముందుగా స్థానిక టిడిపి నాయకులు మంత్రికి ఘనస్వాగతం పలకగా,పురోహితులు వేద ఆశీర్వచనం అందజేశారు.ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ శ్రీ ప్రసన్న వెంకటేశ్వర స్వామి ఆలయ నిర్మాణం ఎంతో అద్భుతంగా ఉందని ప్రశంసించారు.రాష్ట్రంలో ఆలయాల నిర్మాణం,అభివృద్ధికి కూటమి ప్రభుత్వం ప్రాధాన్యతనిస్తోందని ఆయన స్పష్టం చేశారు.స్వామివారి కృపాకటాక్షాలతో నియోజకవర్గం ప్రజలు సుఖసంతోషాలతో వర్ధిల్లాలని కోరుకున్నట్లు ఆయన వెల్లడించారు.ఈ కార్యక్రమంలో జిల్లా మరియు మండల టీడీపీ నాయకులు,కార్యకర్తలు,భక్తులు పాల్గొన్నారు.

# వైయస్సార్సీపి బి.కొత్తకోట పట్టణ యూత్ వింగ్ అధ్యక్షుడుగా కంచి కళ్యాణ్ కుమార్ రెడ్డి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు




బి.కొత్తకోట మార్చి 23 మనం న్యూస్ : తంబళ్లపల్లి నియోజకవర్గం వైఎస్సార్సీపీలో బి.కొత్తకోట పట్టణం యూత్ వింగ్ నూతన అధ్యక్షుడును ఎంపిక చేశారు.ఎమ్మెల్యే పెద్దిరెడ్డి ద్వారకనాథ్ రెడ్డి సూచనల మేరకు బి.కొత్తకోట పట్టణ యూత్ వింగ్ అధ్యక్షులుగా కంచి కళ్యాణ్ కుమార్ రెడ్డి నియమిస్తూ పార్టీ అధిష్టానం సోమవారం ఉత్తర్వులు జారీ చేసింది.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తమపై నమ్మకంతో పార్టీ అధిష్టానం బాధ్యతలు అప్పగించడం ఆనందంగా ఉందన్నారు.నాకు అప్పగించిన పదవిని సమర్థవంతంగా నిర్వర్తించి పార్టీని బలమైన శక్తిగా తయారు చేయడానికి కృషి చేస్తామని,2029లో పార్టీ గెలుపు కోసం అలుపెరుగని కృషి చేస్తామని స్పష్టం చేశారు.తనకు పదవి కేటాయించినందుకు మాజీ సీఎం జగన్మోహన్ రెడ్డి,ఎమ్మెల్యే పెద్దిరెడ్డి ద్వారకనాథరెడ్డి,మాజీ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి,ఎంపీ పెద్దిరెడ్డి మిథున్ రెడ్డి, మరియు స్థానిక నాయకులకు పేరుపేరునా కృతజ్ఞతలు తెలియజేశారు.


# ప్రతి మండలంలో కోల్డ్ స్టోరేజ్ ఏర్పాటు చేయాలి

▪ రైతుల రక్షణకు ఫైట్ ఫర్ సోషల్ జస్టిస్ డిమాండ్



బంగారుపాళ్యంచిత్తూరు జిల్లా మార్చి 23, మనం న్యూస్: రైతుల సంక్షేమం దృష్ట్యా చిత్తూరు జిల్లాలో ప్రతి మండలంలో ప్రభుత్వ ఖర్చులతో ఆధునిక శీతల గిడ్డంగులు (కోల్డ్ స్టోరేజ్ యూనిట్లు) ఏర్పాటు చేయాలని ఫైట్ ఫర్ సోషల్ జస్టిస్ రాష్ట్ర అధ్యక్షులు జన్నావుల సురేంద్ర డిమాండ్ చేశారు.జిల్లాలో పండ్లు, కూరగాయలు వంటి నశ్వర వ్యవసాయ ఉత్పత్తులు విస్తృతంగా పండుతున్నప్పటికీ, సరైన నిల్వ సదుపాయాలు లేకపోవడం వల్ల రైతులు తీవ్రంగా నష్టపోతున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. తక్షణ అవసరాల వల్ల రైతులు తక్కువ ధరలకు పంటలను విక్రయించాల్సి వస్తోందని తెలిపారు.ప్రతి మండలంలో కోల్డ్ స్టోరేజ్ యూనిట్లు ఏర్పాటు చేస్తే పంటలను ఎక్కువకాలం భద్రపరచడం సాధ్యమవుతుందని, మార్కెట్ లో ధరలు అనుకూలంగా ఉన్న సమయంలో విక్రయించే అవకాశం రైతులకు లభిస్తుందని ఆయన పేర్కొన్నారు. దీంతో పంట నష్టం తగ్గడంతో పాటు మధ్యవర్తులపై ఆధారపడే పరిస్థితి కూడా తగ్గుతుందని అన్నారు.ఈ చర్య రైతుల ఆదాయాన్ని పెంచడమే కాకుండా గ్రామీణ ఆర్థిక వ్యవస్థ బలోపేతానికి దోహదపడుతుందని వెల్లడించారు. కావున ఈ విషయాన్ని అత్యవసరంగా పరిశీలించి తగిన చర్యలు తీసుకోవాలని చిత్తూరు జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ కలసి విజ్ఞప్తి చేశారు. ఇందుకు గాను జిల్లా కలెక్టర్ సానుకూలంగా స్పందించి త్వరలోనే అన్ని మండల కేంద్రాల్లో కోల్డ్ స్టోరేజ్ గిడ్డంగులు ఏర్పాటు చేసి దిశగా కృషి చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఎన్ జయచంద్ర, పవన్, వేణుగోపాల్ నాయుడు, ప్రతాప్ కుమార్, అశోక్ కుమార్ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు,

# మొగిలేశ్వర స్వామి ఆలయంలో సర్ప దోష నివారణ పూజలు



బంగారుపాళ్యం మార్చ్ 23. మనం న్యూస్. శ్రీ మొగిలేశ్వర స్వామి ఆలయంలో సోమవారం ఉదయం 7:3ర్య0 నుండి 9 గంటల వరకు ఆలయంలో సర్ప దోష నివారణ పూజలు నిర్వహిస్తున్నట్లు ఆలయ కార్య నిర్వహణ అధికారి మునిరాజు. ఆలయ ధర్మకర్త ఎం. బి. విజయకుమార్ నాయన వారు సోమవారం తెలిపారు. ఆలయ సాంప్రదాయపకరం ఆలయ అర్చకులు గంగాధరం గురుకుల. రెడ్డప్ప గురు కుల. అష్టోత్తర గురుకుల. సోమేశ్వర గురుకుల. ఆలయం శుభ్రపరిచి ఆలయానికి మండలంలోని మొగిలి. మొగిలి వారి పల్లి. బలిజిపల్లి. టేకుమంద. బంగారుపాళ్యం. ఇందిరమ్మ కాలనీ. జిల్లాలోని పలమనేరు. చిత్తూరు. బైరెడ్డిపల్లి. కుప్పం. జిల్లా గార్జిల్లా అన్నమయ్య జిల్లా. బాలాజీ జిల్లా. రాష్ట్రముగా రాష్ట్రం తమిళనాడు కర్ణాటక రాష్ట్రాల నుండి. సోమవారం కాడముతో ముగిలేశ్వర స్వామి ఆలయంలో మహిళా భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని సర్ప దోష నివారణ పూజలు ఘనంగా నిర్వహించుకున్నారు. ఆలయానికి తరలివచ్చిన భక్తులకు ఆలయ సిబ్బంది. ఆలయ ఇన్స్పెక్టర్ శరవణ. మధు. బాలాజీ. భక్తులకు అన్ని వసూలు ఏర్పాటు చేశారు. ఆలయం తరలివచ్చిన భక్తులకు ఆలయ సిబ్బంది ఆధ్వర్యంలో మహిళా భక్తులకు పసుపు కుంకుమ ప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో పలువురు భక్తులు పాల్గొన్నారు

# రేపు కురబలకోట సంతల వేలం పాటలు

▪ ఆసక్తి గల వారికి అరుదైన అవకాశం

కురబలకోట , మార్చి 23, మనం న్యూస్ :మండల కేంద్రం కురబలకోటలో, జరిగే వారపు సంత, దినసరి సంత రుసుములు (గేట్) వసూలు హక్కులు, అలాగే పంచాయతీకి చెందిన షాపింగ్ రూముల బాడుగలకు సంబంధించిన బహిరంగ వేలం మార్చి 25న నిర్వహించనున్నట్లు గ్రామ సర్పంచ్ సుక్కా సుజాత మనోహర్ తెలిపారు.స్థానిక పంచాయతీ కార్యాలయంలో బుధవారం మధ్యాహ్నం ఈ వేలం పాటలు పారదర్శకంగా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. వారపు సంత నిర్వహణ హక్కులకు రూ. లక్ష, దినసరి మార్కెట్ కు రూ.40 వేల డిపాజిట్, అలాగే పంచాయతీ షాపింగ్ కాంప్లెక్స్ లోని పెద్ద రూమ్ కు రూ.40 వేల ముందస్తు డిపాజిట్ చెల్లించి వేలంలో పాల్గొనాల్సి ఉంటుందని తెలిపారు. ఆసక్తి గల వ్యాపారులు, కాంట్రాక్టర్లు ముందస్తుగా డిపాజిట్ చెల్లించి పాల్గొనాలని సర్పంచ్



# చిత్తూరు జిల్లా సాయుధ దళం కార్యాలయంలో IDRF ఫండ్ నుండి 1 లక్ష చెక్కును బాధిత కుటుంబానికి అందజేసిన జిల్లా ఎస్పీ తుషార్ డూడి, IPS.

(చిత్తూరు,మార్చ్23,మనం న్యూస్):- చిత్తూరు జిల్లా తాలూకా పోలీస్ స్టేషన్ లో విధులు నిర్వహిస్తూ 03-03-26 న అనారోగ్యంతో మరణించిన ASI శ్రీ మనోహరన్ గారి సతీమణి శ్రీమతి భారతి గారికి ఈరోజు IDRF ఫండ్ నుండి 1 లక్ష రూపాయల చెక్కును చిత్తూరు జిల్లా ఎస్పీ శ్రీ తుషార్ డూడి, IPS గారు జిల్లా సాయుధ దళం కార్యాలయంలో అందజేశారు.*ఈ సందర్భంగా ఎస్పీ బాదిత కుటుంబానికి భరోసా ఇస్తూ, పోలీస్ డిపార్టుమెంట్ తరఫున వారికి అన్ని విధాల సహాయం అందిస్తామని తెలిపారు. అదనంగా, మృతుడి కుటుంబానికి ప్రభుత్వం అందించే అన్ని న్యాయమైన సౌకర్యాలు, ఫలితాలు కూడా సమర్థవంతంగా పొందేందుకు పూర్తి సహకారం అందిస్తామని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ ఎస్.ఆర్. రాజశేఖర్ రాజు, పోలీస్ అసోసియేషన్ ప్రెసిడెంట్ ఉదయ్ కుమార్ పాల్గొన్నారు.

# జనగణన 2027 నిర్వహణ కార్యక్రమం జిల్లాలో పారదర్శకంగా నిర్వహించాలి

▪ జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్




(చిత్తూరు ,మార్చి,23,మనం,న్యూస్) 23 :జనగణన 2027 నిర్వహణ కార్యక్రమంజిల్లాలో పారదర్శకంగా నిర్వహించాలి అనిజిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ పేర్కొన్నారు, సోమవారం స్థానిక కలెక్టరేట్లోని సమావేశ మందిరంలో 2027 జనగణన కార్యక్రమం అమల లో భాగంగా (ఈనెల 23వ తేదీ నుండి 25 వరకు ఫీల్డ్ ట్రైనర్లకు శిక్షణ కార్యక్రమం)కుప్పం, పలమనేరు, నగిరి డివిజన్ కి సంబంధించిన ఫీల్డ్ ట్రైనర్లకు శిక్షణ కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు జనాభా లెక్కల సేకరణ ప్రక్రియ రెండు దశలో ఉంటుందని ఇందులో మొదటి దశ లో హౌస్ లిస్టింగ్ అండ్ హౌసింగ్ సెన్సెస్ (హెచ్ ఎల్ ఓ) లేఅవుట్ మ్యాపింగ్ కాగా రెండవ దశలో జనగణనజరుగుతుందన్నారుక్షేత్రస్థాయిలో మొదటి దశలో భాగంగా గృహ గణన నమోదు ప్రక్రియ ఎలా జరగాలన్న అంశాలపై ఈరోజు నుండి ఈనెల 25వ తేదీ వరకు శిక్షణ తరగతులు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఇటీవల మంగళ గిరిలోని ఏపీ హెచ్ఆర్ డి లో జిల్లాకు సంబంధించిన అధ్యాపకులను మాస్టర్ ట్రైనర్లుగా శిక్షణ పొందిన నేపథ్యంలో వీరు జిల్లా ప్రధాన కేంద్రంలో జనగణన అంశాలపై పూర్తిస్థాయిలో అవగాహన కల్పిస్తారన్నారు. ప్రస్తుతం శిక్షణ పొందిన వారు మండల స్థాయిలో ఎన్యుమరేటర్లు, సూపర్వైజర్లు తదితరులకు జనగణన ప్రక్రియ పై అవగాహన కల్పిస్తారన్నారు. ఎలాంటి లోటుపాట్లు లేకుండా శిక్షణ తరగతులు పూర్తిచేయాలని కలెక్టర్ పలు శాఖ అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో బి.మునిచంద్ర* మరియు డాక్టర్ ఏ హేమలత (మాస్టర్ ట్రైనర్స్) డైట్ లెక్చరర్స్ గా వ్యవహరించారు.34 మంది వివిధ ఉపాధ్యాయులు శిక్షణకు హాజరయ్యారు. ఈ కార్యక్రమం లో జిల్లా గణాంక అధికారి, సమగ్ర శిక్ష APC వెంకటరమణ గారు, కలెక్టరేట్ సూపర్డెంట్ పద్మజ పాల్గొన్నారు.

# పారిశుద్ధ్య పనుల్లో నిర్లక్ష్యం వద్దు


▪ నగరంలో కమిషనర్ ఆకస్మిక తనిఖీలు



(చిత్తూరు,మార్చ్23,మనం న్యూస్) : పారిశుద్ధ్య పనుల్లో ఎక్కడా నిర్లక్ష్యం వద్దని కమిషనర్ పి నరసింహ ప్రసాద్ సంబంధిత అధికారులకు స్పష్టం చేశారు. సోమవారం ఉదయం కమిషనర్, ఎంహెచ్వో డా.లోకేష్ తో కలిసి నగరంలో పలు వార్డుల్లో జరుగుతున్న పారిశుద్ధ్య పనులు, ఇంటింటి చెత్త సేకరణను ఆకస్మికంగా తనిఖీ చేశారు. కాజూరులో గృహాల నుంచి సేకరిస్తున్న తడి,పొడి వ్యర్ధాలను పరిశీలించారు. అన్ని వార్డుల పరిధిలో ప్రతి ఇంటి నుంచి తడి,పొడి చెత్త సేకరణ వేరువేరుగా సేకరించాలని ఆదేశించారు. అంతకుముందు కమిషనర్ వేలూరు రోడ్డు, గిరింపేట, పాత కలెక్టరేట్ రోడ్డు, కలెక్టరేట్ రోడ్డు, కాజూరు సర్కిల్, ఇరువారం హైవే ప్రాంతాలను పరిశీలించారు. స్థానికంగా జరుగుతున్న పారిశుద్ధ్య పనులను తనిఖీ చేసి అధికారులకు మార్గ నిర్దేశం చేశారు. క్షేత్రస్థాయిలో పారిశుద్ధ్య పనులు పక్కాగా జరిగేలా సానిటరీ ఇన్స్పెక్టర్లు, పారిశుద్ధ్య పర్యావరణ కార్యదర్శులు తగిన ప్రణాళికతో పనులు చేపట్టాలన్నారు. ప్రధాన రహదారులు, రోడ్లకు ఇరువైపులా ఎక్కడ వ్యర్ధాల కుప్పలు కనిపించరాదని, ఉదయం 7:30 లోపు రోడ్లు, వీధులు శుభ్రత పూర్తి చేయాలన్నారు. డంపర్ బిన్లలోని వ్యర్ధాలను సకాలంలో తొలగించాలన్నారు. పారిశుద్ధ్య పనుల విషయంలో ఎక్కడా నిర్లక్ష్యానికి తావులేకుండా ఎప్పటికప్పుడు పనులు పూర్తి చేయాలని శానిటరీ ఇన్స్పెక్టర్లు, కార్యదర్శులు, మేస్త్రీలను ఆదేశించారు.

# వేగంగా పీజీఆర్ఎస్ వినతుల పరిష్కారం

▪ కమిషనర్ పి నరసింహ ప్రసాద్



(చిత్తూరు,మార్చ్23,,మనం న్యూస్) : పీజీఆర్ఎస్ వినతులను వేగంగా పరిష్కరించాలని కమిషనర్ పి నరసింహ ప్రసాద్ సంబంధిత అధికారులను ఆదేశించారు. సోమవారం నగరపాలక కార్యాలయంలో ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పీజీఆర్ఎస్) కార్యక్రమాన్ని నిర్వహించి ప్రజల నుంచి వినతులు స్వీకరించారు. ప్రజలు అందించిన వినతులపై అక్కడికక్కడే సంబంధిత అధికారులతో మాట్లాడి పరిష్కరించేందుకు చర్యలు తీసుకున్నారు. పారిశుధ్యం, నీటి సరఫరా, లీకేజీలు తదితర సమస్యలను ఒకటి రెండు రోజుల్లో పరిష్కరించి నివేదిక సమర్పించాలన్నారు. గతవారం అందిన వినతులపై సమీక్ష నిర్వహించారు. సోమవారం నాటి పీజీఆర్ఎస్ కార్యక్రమంలో రెవెన్యూ -3, టిడ్కో -2, ఇంజనీరింగ్ -1, కార్యాలయం -1, పింఛను -1 చొప్పున మొత్తం 8 వినతులు అందాయి. కార్యక్రమంలో ఎంఈ వెంకటరామి రెడ్డి, ఏసీపీ నాగేంద్ర, ఇతర అధికారులు పాల్గొన్నారు.

# కమిషనర్ పి నరసింహ ప్రసాద్ కి ప్రత్యేక అధికారిగా బాధ్యతలు



(చిత్తూరు,మార్చ్23,మనం న్యూస్):చిత్తూరు నగరపాలక సంస్థ ప్రత్యేక అధికారిగా జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ ఐఏఎస్ సోమవారం బాధ్యతలు స్వీకరించారు.రాష్ట్రంలోని నగర/పుర పాలక సంఘాల పాలక వర్గాలకు గడువు ముగియడంతో ఆయా మున్సిపాలిటీలు, నగరపాలక సంస్థలకు ప్రత్యేక అధికారులను నియమిస్తూ రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల ఉత్తర్వులు జారీ చేసింది. ఈ నేపథ్యంలో చిత్తూరు నగరపాలక సంస్థ ప్రత్యేక అధికారిగా నియమితులైన జిల్లా కలెక్టర్ , సోమవారం జిల్లా కలెక్టరేట్ లోని తన చాంబర్ లో ప్రత్యేక అధికారిగా బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా కమిషనర్ పి నరసింహ ప్రసాద్ కలెక్టర్ కి పుష్పగుచ్చాలు అందించారు.

# ప్రజల సమస్యలకు పరిష్కార వేదికగా “పబ్లిక్ గ్రీవిన్స్ రిడ్రెస్సల్ (ప్రజా ఫిర్యాదుల పరిష్కారం)” కార్యక్రమం...

▪ ప్రజా ఫిర్యాదుల పరిష్కారంలో అలసత్వం చేయకండి.

▪ సోమవారం జరిగిన ప్రజా ఫిర్యాదుల పరిష్కారం కార్యక్రమంలో 28 ఫిర్యాదులు స్వీకరించిన జిల్లా ఎస్.పి శ్రీ తుషార్ డూడి, IPS.



(చిత్తూరు,మార్చ్23,మనం న్యూస్):- ప్రజా ఫిర్యాదుల పరిష్కారం కార్యక్రమంలో వచ్చిన ఫిర్యాదులన్నింటిపై చట్ట ప్రకారం విచారణ జరిపి, నిర్దేశించిన గడువులోగా ఫిర్యాదుదారుల సమస్యలను త్వరితగతిన పరిష్కరించాలని సంబంధిత పోలీసు అధికారులను జిల్లా ఎస్.పి తుషార్ డూడి, IPS ఆదేశించారు. "ప్రజలు తమ సమస్యలపై న్యాయం పొందేలా నిబద్ధతతో పని చేయాలి".జిల్లా నలుమూలల నుంచి వచ్చిన ప్రజలు, నేరుగా ఎస్.పి ని అడిషనల్ ఎస్పీ ఆపరేషన్స్ మరియు అడ్మిన్ ఇంచార్జ్ ఎస్.ఆర్.రాజశేఖర రాజు ని మరియు డి.టి.సి. డి.ఎస్పీ జె.రాంబాబు ని కలిసి తమ సమస్యలను విన్నవించుకున్నారు. "ప్రతి ఫిర్యాదును సమగ్రంగా పరిశీలించి, త్వరితగతిన విచారణ జరిపి, బాధితులకు న్యాయం చేయడమే మా లక్ష్యం" అని ఎస్.పి అన్నారు. ఈ ఫిర్యాదులపై తక్షణ చర్య తీసుకొని ప్రజలు న్యాయం పొందేలా చూడాలని సంబంధిత పోలీసు అధికారులను ఆదేశించారు. "పోలీసులు ప్రజలకు అందుబాటులో ఉండి, వారి సమస్యలను చట్టబద్ధంగా పరిష్కరించాల్సిన బాధ్యత ఉంది," అని ఎస్.పి మరోసారి గుర్తు చేశారు.ఈ కార్యక్రమంలో మొత్తం 28 ఫిర్యాదులు అందాయి, వాటి వివరాలు...చీటింగ్ – 6, కుటుంబ తగాదాలు – 5, వేధింపులు – 1, భూ తగాదాలు – 6, డబ్బు తగాదాలు – 2, చిన్న గొడవలు – 1, పోలీసు సేవలు – 3, దారి సమస్యలు - 2, ఆస్తి తగాదాలు – 2.

# అపుస్మా ఆధ్వర్యంలో సంగరాజు అశ్వినికి ఘన సన్మానం




తిరుపతి,మార్చి 23, మనం న్యూస్:ఇంటర్నేషనల్ వండర్ బుక్ ఆఫ్ రికార్డ్ ధక్షిణ భారత చీఫ్ కోఆర్డినేటర్ గా నియమితులైన మేక్ మై బేబీ జీనియస్ స్కూల్ డైరెక్టర్ సంగరాజు. అశ్వినిని అపుస్మా నాయకులు సోమవారం ఘనంగా సత్కరించారు.తిరుపతి కపిలతీర్థం రోడ్డు లోని మేక్ మై బేబీ జీనియస్ స్కూల్ ప్రాంగణంలో అశ్వనిని దుశ్శాలువతో సత్కరించి పుష్పగుచ్చాలను అందించి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులకు విలువలతో కూడిన విద్యను అందిస్తూ క్రమశిక్షణ బద్ధంగా ఉన్నత శిఖరాలను ఎదిగేందుకు నిరంతరం కృషి చేస్తున్న బహు భాషా సవ్యసాచి అశ్వినిని ఇంటర్నేషనల్ వండర్ బుక్ ఆఫ్ రికార్డ్ చీఫ్ కోఆర్డినేటర్ గా నియమించడం అభినందనీయం అని తెలిపారు. ఎంతో మందిలో దాగివున్న సృజనాత్మకతను వెలికి తీసి వారిలోని ప్రతిభకు గుర్తింపు తెచ్చేందుకు నిరంతరం కృషి చేస్తుందని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో ఎన్. విశ్వనాధ్ రెడ్డి, అపూస్మ రాయలసీమ జోనల్ ప్రెసిడెంట్ డి.జి. రఘు నారాయణ రావు, స్టేట్ జాయింట్ సెక్రటరీ ఓ. వెంకట రమణ రెడ్డి, తిరుపతి జిల్లా ప్రెసిడెంట్ ఆర్.ఎస్. శ్రీధర్,తిరుపతి జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ ఎస్.ఎమ్. భాషా, తిరుపతి టౌన్ సెక్రటరీ డాక్టర్ హర్షిణి, తిరుపతి జాయింట్ సెక్రటరీ బి. ప్రసాద్, ఈసీ మెంబెర్ లు పాల్గొన్నారు.

# ఘనంగా లిటిల్ ఏంజెల్స్ వార్షికోత్సవం

▪ -ప్రతిభ చూపిన విద్యార్థులకు నగదు బహుమతులు



తిరుపతి విద్య, మార్చి 23 మనం న్యూస్ : స్థానిక యశోధనగర్ లోని లిటిల్ ఏంజెల్స్ స్కూల్ వార్షికోత్సవం మహతి ఆడిటోరియంలో సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా అటవీ సంరక్షణాధికారి సి సెల్వమ్, ఐసీఎల్ సేల్స్ హెడ్ జేకే ఉమాకాంత్, కరస్పాండెంట్ డాక్టర్ కే రాజగోపాల్రెడ్డి, పాఠశాల అధినేత్రి డాక్టర్ రమాదేవి, డైరెక్టర్లు డాక్టర్ శ్వేతరెడ్డి, సుస్మితరెడ్డి, ఎస్వీ జూపార్క్ అసిస్టెంట్ క్యూరేటర్ జగదీష్ చంద్రప్రసాద్ హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మట్లాడుతూ తల్లిదండ్రులు విద్యార్థుల అభిరుచుల మేరకు ఎన్నుకున్న రంగాలలో ఉన్నత స్థాయికి చేర్చేందుకు ప్రోత్సహించాలని సూచించారు. ప్రతి విద్యార్థికి అవకాశాలు ఉంటాయని, కష్టపడి సాధన చేసే విద్యార్థి విజేతగా నిలుస్తూ ఉన్నత శిఖరాలను అదురోహిస్తారని, లక్ష్య సాధనకు కృషి చేసే ప్రతి విద్యార్థి విజయం సాధిస్తారని తెలిపారు. అనంతరం 2024-25 విద్యా సంవత్సరంలో పదవ తరగతిలో ప్రతిభ చూపిన విద్యార్థులు హేమశ్వరూప్, పోగూరి వికాస్, భవజ్ఞా, మద్దిపట్ల గురుదత్ నాయుడుకు మెమోంటోలతో పాటు నగదు బహుమతులను అందజేశారు. అనంతరం విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలతో ఆడిటోరియం దద్దరిల్లింది. ఈ కార్యక్రమంలో డైరెక్టర్ అరవింద్రెడ్డి, జాయింట్ సెక్రటరీ ఎం శేఖర్రెడ్డి, ప్రిన్సిపల్ పద్మశ్రీ, ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## 25 న బడుగుమాకులపల్లి వారపు సంత బహిరంగ వేలము

శాంతిపురం మండలం మార్చి 23 మనం న్యూస్:మండల పరిధిలోని కెనమాకుల పల్లి గ్రామపంచాయతీ బడుగుమాకులపల్లి వారపు సంత వేలము ఈనెల మార్చి 25న కెనమాకులపల్లి గ్రామ పంచాయతీ కార్యాలయం నందు నిర్వహించనున్నట్లు పంచాయతీ కార్యదర్శి ఏ ఆర్ స్వాతి మరియు కెనమాకులపల్లి గ్రామపంచాయతీ సర్పంచ్ ఏ.వి.జయరాం పత్రికా ప్రకటన ద్వారా తెలిపారు.వేలము నందు పాల్గొనవారు వేలము నోటిఫికేషన్ నియమ నిబంధనలకు లోబడి వారపు సంత అంగళ్ళు,పశువుల వారపు సంత,ఆటోలు ప్రైవేటు వాహనాల రుసుము,గొర్రెలు,కోళ్ళు వారపు సంత లకు గుత్తకు డిపాజిట్లు పంచాయతీ కార్యదర్శి,గ్రామపంచాయతీ కెనమాకులపల్లి పేరున స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఆరిముత్తనపల్లి శాఖ నందు డిపాజిట్లు చెల్లించి సాల్ వెన్సి సర్టిఫికెట్ సమర్పించాలన్నారు.వేలంలో పాల్గొను వారు పంచాయతీకి ఎలాంటి పన్నులు,సిస్తులు మరియు లీజు మొత్తములు బాకీ ఉండకూడ దన్నారు.వేలం నందు షెడ్యూల్డులలో కనిన మేరకు డిపాజిట్లు మరియు సాల్ వెన్సి హాజరు పరిచిన వారు మాత్రమే పాల్గొనాలన్నారు.అలాగే బినామీలు మరియు ఆథరై జేషన్ వారు వేలం నందు పాల్గొనరాదు.అందుకు అనుమతించబడుదు కావున వేలము నందు పాల్గొను వారు నియమ నిబంధనలకు లోబడి డిపాజిట్లు చెల్లించి వేలం నందు పాల్గొనవలెనని కోరారు.

## ప్రమాదవశాత్తు కారుపై పడ్డ విద్యుత్ స్తంభం

- తృటిలో తప్పిన పెనుప్రమాదం




బి.కొత్తకోట మార్చి 23 మనం న్యూస్ : తంబళ్లపల్లి నియోజకవర్గం,బి.కొత్తకోట పట్టణంలో నిలిపి ఉంచిన కారుపై విద్యుత్ స్తంభం పడిన సంఘటన జరిగింది.పట్టణం లోని కాళికమ్మ గుడి వీధిలో ఖాజాఖాన్ అనే వ్యక్తి తన ఇంటి ముందు పార్క్ చేసి ఉంచిన కారుపై అకస్మాత్తుగా విద్యుత్ స్తంభం పడటంతో ధ్వంసమైంది.ప్రమాద సమయంలో ఎవరూ లేకపోవడంతో స్థానికులు ఊపిరి పీల్చుకున్నారు.వెంటనే విద్యుత్ శాఖ అధికారులకు స్థానికులు సమాచారం ఇవ్వడంతో విద్యుత్ సరఫరాను నిలిపివేశారు.విద్యుత్ శాఖ అధికారుల నిర్లక్ష్యంతోనే ప్రమాదం జరిగిందని స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేశారు.ఇకమీదట ఇలాంటి ప్రమాదాలు జరుగకుండా చూడాలని విజ్ఞప్తి చేశారు.

## శ్రీ మృత్యుంజయ స్వామికి ప్రత్యేక అభిషేక సేవలు



శ్రీకాళహస్తి, మార్చి23,మనం న్యూస్: ప్రముఖ పుణ్యక్షేత్ర మైన దక్షిణ కాశీగా పేరుగాంచిన శ్రీ జ్ఞాన ప్రసూనాంబ సమేత వాయు లింగేశ్వరుని ఆలయ ఆవరణంలో గల మృత్యుంజయ స్వామికి సోమవారాన్ని పురస్కరించుకొని వేద పండితులు ఆధ్వర్యంలో అభిషేకం శాస్త్రోక్తంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో స్వామివారిని వీభూది, కుంకుమ,గంధము,నారి కేల, జలము,తేనే, పంచామృతాలతో అభిషేకించారు.తదుపరి స్వామి వారిని వివిధ పుష్పాలతో సుందరంగా అలంకరిం చారు.స్వామి వారు అత్యంత ఆకర్షితుడై భక్తులకు దర్శనమి చ్చారు.ఈ కార్యక్రమంలో ఆలయ అధికారులు పుర ప్రజలు పాల్గొని స్వామివారిని దర్శించుకున్నారు.

## ద్విచక్ర వాహనదారులకు హెల్మెట్ తప్పనిసరి



శాంతిపురం మండలం మార్చి 23 మనం న్యూస్: చిత్తూర్ జిల్లా పోలీస్ ఉన్నతాధి కారుల ఆదేశాల మేరకు, శాంతిపురం మండలంలోని వివిధ ప్రాంతాలలో రాళ్ళబూ దుగూరు ఎస్.ఐ ఐ నరేష్ పర్యవేక్షణలో పోలీసు సిబ్బంది హెల్మెట్ అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ద్విచక్ర వాహనదారులకు హెల్మెట్ ధరించడం ఎంత ముఖ్యమో వివరిస్తూ, ప్రమాదాల సమయంలో తల గాయాల ప్రమాదాన్ని తగ్గించి ప్రాణాలను కాపాడటంలో హెల్మెట్ కీలక పాత్ర పోషిస్తుందని తెలియజేశారు. సోమవారం కుప్పం పలమనేర్ మెయిన్ రోడ్, ముఖ్య కూడళ్లు, ప్రజలు ఎక్కువగా గుమికూడే ప్రదేశాలలో అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. హెల్మెట్ లేకుండా ప్రయాణిస్తున్న వాహనదారులను ఆపి కౌన్సెలింగ్ చేసి ట్రాఫిక్ నియమాలను తప్పనిసరిగా పాటించాలని సూచించారు. ద్విచక్ర వాహనంలో ఇరువురు కూడా తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. రోడ్డు భద్రత అందరి బాధ్యత అని పేర్కొంటూ, రహదారులపై క్రమశిక్షణ పాటించేందుకు పోలీసులకు సహకరించాలని ప్రజలను కోరారు. ఇలాంటి ప్రత్యేక తనిఖీలు, అవగాహన కార్యక్రమాలు కొనసాగుతాయని, నిబంధనలు ఉల్లంఘించిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు.

## కార్యనిర్వాహక అధికారి చొరవతో గంగాసదన్‌లో అన్నదాన కార్యక్రమం - భక్తుల నుంచి విశేష స్పందన




శ్రీకాళహస్తి, మార్చి23,మనం న్యూస్: శ్రీకాళహస్తీశ్వర స్వామి వారి దేవస్థానానికి అనుబంధమైన గంగాసదన్, కైలాస సదన్ లో నిర్వహిస్తున్న అన్నదాన కార్యక్రమా నికి భక్తుల నుండి భారీగా స్పందన లభిస్తోంది. కార్యనిర్వాహక అధికారి బీకే వెంకటేశులు చేతులమీదుగా ప్రారంభమైన ఈ కార్యక్రమం రోజురోజుకు విస్తరిస్తూ, ప్రతిరోజూ వందలాది మంది గంగా సదన్, కైలాస సదన్లలో బస చేస్తున్న భక్తులకు ఉచిత భోజనం అందిస్తోంది. భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని అన్నప్రసా దాన్ని స్వీకరిస్తుండటంతో ఆ ప్రాంతం సందడిగా మారుతోంది.ఈ కార్యక్రమాన్ని సక్రమంగా నిర్వహించేందుకు ఆలయ అధికారులు ప్రత్యేక ఏర్పాట్లు చేశారు.భక్తులకు ఆహార సౌకర్యం కల్పించడం తమ ప్రధాన లక్ష్యమని, భక్తులు పట్ల ప్రత్యేక శ్రద్ధ చూపడంలోనూ శ్రీకాళహస్తీశ్వర ఆలయం ముందుటుందని విదితమే.గంగాసదన్ మేనేజర్ ఉత్తరాజి వేణు, సూపర్వైజర్ మహేష్ బాబు,పరిశుభ్రతకు ప్రాధాన్యతనిస్తూ,నాణ్యమైన ఆహారం అందించడంపై దృష్టి సారిస్తూ భక్తులు పట్ల ఎంతో సేవా భావంతో చక్కటి రీతిలో అన్నదాన కార్యక్రమాన్ని నిర్వర్తిస్తున్నారు.

## శ్రీనివాస ఆయుర్వేద ఫార్మసీని ఉత్తమ ప్రయోగశాలగా తీర్చిదిద్దాలి టిటిడి జేఈవో డా. ఎ. శరత్





తిరుపతి, మార్చి 23,మనం న్యూస్:టిటిడి ఆధ్వర్యంలో నడుస్తున్న శ్రీనివాస ఆయుర్వేద ఫార్మసీని ఉత్తమమైన ప్రయోగశాలగా అభివృద్ధి చేయాలని టిటిడి జేఈవో (వైద్యం, విద్య) డా. ఎ. శరత్ అధికారులకు సూచించారు. సోమవారం శ్రీనివాస మంగాపురం సమీపంలోని నరసింగాపురంలో ఉన్న ఫార్మసీని ఆయన సందర్శించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఫార్మసీ 19 ఎకరాల విస్తీర్ణంలో ఉందని తెలిపారు. ఇందులో సమగ్రంగా హెర్బల్ మెడిసిన్ ప్లాంట్ ను ఏర్పాటు చేయాలని సూచించారు. రోగాలకు అవసరమైన మందులు, వాటికి అవసరమైన మొక్కలు, ప్రస్తుతం అందుబాటులో ఉన్న వనరులు, అలాగే బయట నుంచి తీసుకొస్తున్న ఔషధ మొక్కల వివరాలపై సమగ్ర నివేదిక సిద్ధం చేయాలని అధికారులకు ఆదేశించారు.బయట నుంచి ఔషధ మొక్కలపై ఆధాపడే విధానాన్ని తగ్గించి, ఫార్మసీ భూమిలోనే ప్రణాళికాబద్ధంగా మొక్కలను పెంచి, అవసర మైన ముడి పదార్థాలను ఇక్కడే మరింత నాణ్యంగా ఉత్పత్తి చేసేలా చర్యలు తీసుకోవాలని చెప్పారు. ఫార్మసీ భూమిని పూర్తిస్థాయిలో వినియోగంలోకి తీసుకువచ్చి, హెర్బల్ మెడిసిన్ ప్లాంట్ గా అభివృద్ధి చేయాలని తెలిపారు.

టిటిడి పాలకమండలి మరియు టిటిడి ఈవో శ్రీ ఎం. రవిచంద్ర సూచనల మేరకు ప్రస్తుతం పెంచుతున్న మొక్కలు, బయట నుంచి తెచ్చే మొక్కల వివరాలు సేకరించి, వాటిని ఎంతవరకు తగ్గించవచ్చో ప్రణాళిక రూపొందించాలని సూచించారు. ఈ భూమిని ప్రయోగశా లలా అభివృద్ధి చేసి, ఆకులు, వేర్లు, చెక్కలు వంటి ఔషధ భాగాలకు అవసరమైన మొక్కలను ఇక్కడే పెంచేలా చర్యలు తీసుకోవాలని అన్నారు.

## ప్రపంచ క్షయ నివారణ దినోత్సవం సందర్భంగా పోస్టర్ల విడుదల

- టీబీ ముక్త్ భారత్ అభియాన్ కు శ్రీకారం




మదనపల్లి మనం న్యూస్ మార్చి 23: అన్నమయ్య జిల్లాలో క్షయ వ్యాధిని ప్రారంభ దశలోనే గుర్తించి సమర్థవంతమైన చికిత్స అందించడం ద్వారా టిబి వ్యాధిని పూర్తిగా నిర్మూలించి క్షయ వ్యాధి రహిత జిల్లాగా రూపొందించాలని జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్ సంబంధిత అధికారులను ఆదేశించారు ప్రపంచ క్షయ నివారణ దినోత్సవం సందర్భంగా మార్చి 24 2026 నుండి ప్రారంభమవుతున్న టీబీ ముక్త్ భారత్ అభియాన్ – 100 రోజుల కార్యక్రమం పై ప్రజల్లో అవగాహన కల్పించేందుకు సోమవారం కలెక్టర్ కార్యాలయం పిజిఆర్ఎస్ సమావేశ మందిరంలో క్షయ వ్యాధి రహిత ప్రచార పోస్టర్లను జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్ అధికారులతో కలిసి విడుదల చేశారు ఈ 100 రోజుల కార్యక్రమాన్ని జిల్లాలో మూడు దశల్లో అమలు చేయనున్నట్లు కలెక్టర్ వివరించారు హై రిస్క్ గ్రామాలు కాంగ్రిగేట్ ప్రదేశాలు మరియు వల్నరబుల్ వ్యక్తులను లక్ష్యంగా చేసుకుని స్క్రీనింగ్ నిర్వహించ బడుతుంది. ప్రతిరోజు ఒక హై రిస్క్ గ్రామంలో ప్రత్యేక శిబిరం నిర్వహిస్తూ అన్ని గ్రామాలను కవర్ చేయడం లక్ష్యంగా నిర్ణయించారు శిబిరాల్లో ఛాతీ ఎక్స్-రే సహా అవసరమైన అన్ని పరీక్షలు నిర్వహించబడతాయి స్క్రీనింగ్ చేసిన ప్రతి వ్యక్తి వివరాలను నిక్షయ్ పోర్టల్ లో నమోదు చేయాలని కలెక్టర్ సూచించారు ఈ కార్యక్రమం ద్వారా క్షయ వ్యాధిని పూర్తిగా నిర్మూలించడం ప్రభుత్వ లక్ష్యమన్నారు ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య మరియు ఆరోగ్య అధికారి డిఎంహెచ్ఓ డా. లక్ష్మి నరసయ్య, అదనపు డి ఎం హెచ్ ఓ డా. రాధిక మరియు ఆరోగ్య శాఖ సిబ్బంది పాల్గొన్నారు.

## వికేఆర్వ్ కాలనీ గిరిజనులను భూమి సాగు కోసంసిపిఐ ఆధ్వర్యంలో వద్దధర్నా.




సత్యవేడు, మార్చి 23,మనం న్యూస్.వికేఆర్వె కాలనీ గిరిజనులను భూమి సాగు కోసంసిపిఐ ఆధ్వర్యంలో సోమవారం తహసీల్దార్ కార్యాలయం వద్దధర్నా నిర్వహించారు.సత్యవేడు నియోజకవర్గం వరదయ్య పాలెం మండలం పాదిరి కుప్పం రెవెన్యూ గ్రామంలో సోత్రియం భూములుగా 1165 ఎకరాలు భూములు ఎస్టేట్ అబాలషన్ యాక్ట్ కిందికి వస్తుందా రాదా అని వివాదంలో కింది శక్తి సెటిల్మెంట్ కోర్టు నుంచి ఢిల్లీ సుప్రీంకోర్టు వరకు జరుగుతోంది.అందులో కొంత భూమిని చిత్తూరు జిల్లా కలెక్టర్లుగా పనిచేసిన ప్రేమ్చంద్రారెడ్డి. నాగార్జున కలెక్టర్లు గిరిజనుల కోసం పోరాడిన వెన్నెల గడ్డి రాఘవయ్య స్ఫూర్తితో రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక అనుమతితో కలెక్టర్లుగా వారికున్న అధికార రీత్యా సర్వే నెంబరు 84. 75ల లో సుమారు 300 ఎకరాలపైగా భూములలో ఇళ్ల పట్టాలు గిరిజనులు సాగు చేసుకోవడానికి భూములు ఇచ్చే వెన్నెల కంటే రాఘవయ్య గిరిజన కాలనీ ని పేరుతో 300 మంది గిరిజ నులను సమీకరించి అక్కడ ఏర్పాటు చేయడం జరిగింది. 40 సంవత్సరాల నుండి గిరిజనులు సాగు చేసుకుంటు న్నారని అందులో 15 ఎకరాలకు కలెక్టర్ ఇళ్ల పట్టాలు కూడా మంజూరు చేయడం జరిగిందని సిపిఐ నాయకులు చిన్ని రాజా అన్నారు.ఇటీవల కాలంలో శ్రీ సిటీ హీరో. అపోలో టైర్స్ లాంటి పరిశ్రమలు పక్కనే ఉన్నందువలన ఈ భూములను గిరిజనులు సాగు చేసుకోకూడదని పంటలు పెట్టకూడదని రెవెన్యూ అధికారులు హెచ్చరికలు చేస్తున్నారు.గతం లో ఉన్న రెవెన్యూ అధికారులు అవినీతికి లోబడి వారికి అవకాశం కల్పించారని చిన్ని రాజు ఆరోపించారు. అది సాకుగా చూపెడుతూ గిరిజనులు ఎంతో శ్రమకోర్చి చెట్టు పుట్ట కొట్టి సాగులోకి తెచ్చిన భూములను ఇప్పుడు రెవెన్యూ అధికారులు మీరు సాగు చేయకూడదని ఆంక్షలు విధించడం చాలా దుర్మార్గమని అన్యాయమని గిరిజనుల ఆవేదన వ్యక్తం చేశారు. ఒకవైపున రాజకీయ అడ్డదండలు ధనవంతు లుగా ఉండి రెవెన్యూ అధికారులకు ముడుపులు చెల్లిస్తే పుచ్చ గుమ్మడి తదితర పంటలు వేసి కొంతమంది లక్షలు గడిస్తూ ఉంటే రెవెన్యూ అధికారులు వారిపై చర్యలు తీసుకోకుండా గిరిజనులు మాత్రం భూమిలోకి వెళ్లకూడదని ఆంక్షలు విధించడం ఏమిటని చిన్ని రాజు ప్రశ్నించారు. ఉన్నతాధికారులు చర్యలు తీసుకుని గిరిజనులు రక్షణ కల్పించాలని చిన్ని రాజు డిమాండ్ చేశారు.

కార్యక్రమంలో ఏఐటీయూసీ నియోజకవర్ సిపిఐ నాయకులు బాల గురునాథం కృష్ణమూర్తి రైతు సంఘం నాయకులు ధనుంజయలు శెట్టి ధనుంజయ నాయుడు గిరిజన సంఘం నాయకులు చెల్లమ్మ రామకృష్ణయ్య కళ రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## రైతు సంఘం జిల్లా కమిటీ ఎన్నిక.




శ్రీకాళహస్తి, మార్చి 23,మనం న్యూస్. శ్రీకాళహస్తి పుచ్చలపల్లి సుందరయ్య భవనంలో జరుగుతున్న ఏపీ రైతు సంఘం జిల్లా మహాసభలు సోమవారంతో ముగిశాయి. ఈ సందర్భంగా సంఘం జిల్లా నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా అంగేరి పుల్లయ్య, ప్రధాన కార్యదర్శిగా పి.హేమలత, కోశాధికా రిగా ధనంజయులు ఎన్నికయ్యారు. ఉపాధ్యక్షులు గా కె.రంగయ్య, ముని రామయ్య, సహాయ కార్యదర్శులుగా పి.మణి, వెంకట్రామరెడ్డి, సభ్యులుగా అల్లెయ్య, వెంకటాద్రి, చెన్నకేశవులు, నాగరాజు, హరి ప్రసాద్, సిద్దమ్మ, జయదేవయ్య, రాము, మనోహర్, శివయ్య, చంద్రకుమార్, వెంకటయ్యలు ఎన్నికయ్యారు. ముగింపు సభల సందర్భంగా పలు తీర్మాణాలను ప్రవేశపెట్టి ఆమోదించారు. వరికి గిట్టుబాటు ధర కల్పించడం, ప్రభుత్వ మే కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయడం ప్రారంభించాలని కోరారు. అలాగే మూతపడ్డ మయూరా, నేతమ్స్ చక్కెర పరిశ్రమలను తెరిపించి, తద్వారా రైతులకు రావాల్సిన చెరకు బకాయిలు చెల్లించేలా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఏనుగుల వల్ల పంట నష్టం కలగకుండా శాశ్వత పరిష్కారం చూపాలన్నారు. మామిడి బోర్డు ఏర్పాటు చేయడంతో పాటు టీడీపీ గుజ్జు కొనుగోలు చేసి రైతులను ఆదుకోవాలన్నారు. ప్రభుత్వ బడుల్లో అమల వుతున్న మధ్యాహ్న భోజన పథకంలో విద్యార్థులకు మామిడి జ్యూస్ మెనూను చేర్చాలని డిమాండ్ చేశారు. సమస్యలను అధిగమించి, ఎస్ఎస్ కెనాల్ పూర్తి చేసి, రైతులకు సాగునీ రివ్వాలని కోరారు. భూసమస్యలు, భూ సేకరణలో తగినంత పరిహారాలు చెల్లించాలని తీర్మానించారు.

## కాణిపాకం పంచాయతీ టోల్గేట్ ను రెండవసారి మూడు కోట్ల 20 లక్షలకు కైవసం చేసుకున్న సెల్వం

కాణిపాకం, మార్చి 23 (భారత్ న్యూస్): చిత్తూరు జిల్లా పూతలపట్టు నియోజకవర్గం ఐరాల మండలంలోని కాణిపాకం గ్రామ పంచాయతీ పరిధిలో వాహన పార్కింగ్ టెండర్ ఈసారి అత్యంత ఉత్కంఠభరితంగా సాగింది. ప్రతి సంవత్సరం నిర్వహించే ఈ టెండర్ కు సాధారణంగా మంచి పోటీ ఉండేలా ఉన్నప్పటికీ, ఈసారి మాత్రం రికార్డు స్థాయిలో ఆసక్తి కనిపించింది. గ్రామ పంచాయతీ కార్యదర్శి ప్రమీల, సర్పంచ్ శాంతి సాగర్ రెడ్డి, కాణిపాకం దేవస్థానం చైర్మన్ మణి నాయుడు ఆధ్వర్యంలో బహిరంగ వేలంపాటను పారదర్శకంగా నిర్వహించారు. ఈ వేలంలో మొత్తం 6 మంది బహిరంగంగా పాల్గొని ధరలు పెంచుతూ పోటీపడగా, మరో 12 మంది షీల్డ్ టెండర్ విధానంలో తమ దరఖాస్తులను సమర్పించారు. దీంతో మొత్తం 18 మంది టెండర్ ప్రక్రియలో పాల్గొనడం గమనార్హం. గత సంవత్సరం పార్కింగ్ టెండర్ రూ.2 కోట్ల 30 లక్షలకు కుదిరిన నేపథ్యంలో, ఈసారి కూడా మంచి ఆదాయం వచ్చే అవకాశం ఉందని అధికారులు ముందుగానే అంచనా వేశారు.అయితే అంచనాలను మించిపోయే విధంగా ఈసారి పోటీ తీవ్రంగా ఉండటంతో టెండర్ ధర గణనీయంగా పెరిగి రూ.3 కోట్ల 20 లక్షలకు చేరుకుంది. వేలంపాట సమయంలో పాల్గొన్నవారు ఒకరిని మించి మరొకరు ధర పెంచుతూ ఉత్కంఠభరిత వాతావరణాన్ని సృష్టించారు. చివరికి కాణిపాకానికి చెందిన సెల్వం అత్యధిక ధరను కోట్ చేసి ఈ ఏడాది పార్కింగ్ టెండర్ ను దక్కించుకు న్నారు.ఈ టెండర్ ద్వారా గ్రామ పంచాయతీకి గతంతో పోలిస్తే గణనీయమైన అదనపు ఆదాయం లభించనుంది. ఈ ఆదాయాన్ని గ్రామ అభివృద్ధి, మౌలిక వసతుల మెరుగుదల, శానిటేషన్, రహదారుల మరమ్మతులు, ప్రజలకు అవసరమైన సౌకర్యాల కల్పన వంటి పనులకు వినియోగించనున్నట్లు అధికారులు తెలిపారు.

## భారీ పొగాకు సరుకు పట్టివేత

- రూ.9 లక్షల విలువైన పొగాకు స్వాధీనం



యాదమరి, మార్చి 23 : చిత్తూరు జిల్లా పూతలపట్టు నియోజకవర్గం యాదమరి మండలంలో అక్రమంగా తరలిస్తున్న పొగాకు సరుకును పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. సోమవారం ఉదయం సుమారు 10:00 గంటల సమయంలో, విశ్వసనీయ సమాచారం మేరకు యాదమరి పోలీస్ స్టేషన్ ఎస్సై ఈశ్వర్ మరియు సిబ్బంది వరిగపల్లె జంక్షన్ వద్ద వాహన తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా బెంగళూరు నుండి తిరుపతి వైపు వెళ్తున్న టాటా ఇంట్రా పికప్ వాహనాన్ని ఆపి తనిఖీ చేయగా, వాహన డ్రైవర్ నదీమ్ పాషా (35), అతనితో పాటు ఉన్న తబ్రేజ్ (32) వాహనంలో పొగాకు సరుకును తరలి స్తున్నట్లు తెలిపారు. విచారణలో ఈ సరుకు బెంగళూరుకు చెందిన యజమాని యోగేష్ ఆదేశాల మేరకు లోడ్ చేయబ డిందని, తిరుపతిలో అతను సూచించిన ప్రదేశంలో డెలివరీ చేయాల్సి ఉందని వెల్లడించారు. అయితే సరుకు రవాణాకు సంబంధించిన ఎలాంటి బిల్లులు లేదా పత్రాలు తమ వద్ద లేవని వారు చెప్పడంతో పోలీసులు అనుమానం వ్యక్తం చేశారు. అనంతరం వాహనాన్ని పూర్తిగా తనిఖీ చేయగా మొత్తం 93 సంచులు లభించాయి. ప్రతి సంచిలో 62 ప్యాకెట్ల చొప్పున స్వాగత్ గోల్డ్ పొగాకు ఉండగా, ఒక్కో ప్యాకెట్ లో 13 పౌచ్ లు ఉన్నట్లు గుర్తించారు. స్వాధీనం చేసిన పొగాకు సరుకు మొత్తం విలువ సుమారు రూ.8,99,496గా అంచనా వేయబడింది. సరైన రవాణా పత్రాలు లేకపోవ డంతో, తదుపరి చట్టపరమైన చర్యల కోసం సంబంధిత అధికారులకు సమాచారం అందించినట్లు పోలీసులు తెలిపారు. ఈ సందర్భంగా చిత్తూరు అడిషనల్ ఎస్పీ రాజశేఖర్ రాజు ఆకస్మికంగా యాదమరి పోలీస్ స్టేషన్ ను సందర్శించి, సిబ్బందికి పలు సూచనలు ఇచ్చారు. నిషేధిత పొగాకు ఉత్పత్తులను వినియోగించడం, అక్రమంగా రవాణా చేయడం, సరైన పత్రాలు లేకుండా సరఫరా చేయడం లేదా పాఠశాలల సమీపంలో విక్రయించడం వంటి చర్యలపై కఠినంగా చట్టపరమైన చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు. ఇటువంటి అక్రమ కార్యకలాపాలపై ప్రజలు సమాచారం అందించిన పక్షంలో వారి వివరాలు గోప్యంగా ఉంచబడ తాయని పోలీసులు తెలిపారు.